



# కరపత్రం

SINCE 2014

శనివారం ఆగస్ట్ 2 2025 | సంపుటి :0 | సంచిక :288 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం



»అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
»వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
»దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ మీడియా పేరుతో అరాచకాలు
»నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.

పేజి 2లో ▶

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

»బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
»ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
»నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
»కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
»లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

పేజి 2లో ▶



## పొన్నం Vs దాసోజు..

రేషన్ కార్డుల పంపిణీలో గందరగోళం



2లో ▶

## 'ఫాల్కన్' మోసం..

రూ.18 కోట్ల విలువైన ఆస్తులు జప్తు

2లో ▶




## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా



»ఈ పర్యటన ఐకమత్యాన్ఇన చాటిందన్న ప్రధాని

జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు–స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు.

పేజి 2లో ▶



మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం

800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం



నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷–కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శు క్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

పేజి 2లో ▶

# సంపాదకీయం

## చరిత్రతో నరేంద్ర మోదీ పోటీ

నరేంద్ర మోదీ సదా ఒక పరిపూర్ణ ప్రదర్శనకారుడు. ఆయనకు ఒక వేదిక, ఒక మైక్ ఇవ్వండి. ఆయన ఉపన్యాసానికి సభికులు మంత్రముగ్ధులైపోతారు. మోదీ మాటలకు తరచు కరతాళ ధ్వనులు మిన్నంటుతాయి. ఆయన సభలలో సాధారణంగా కనిపించే దృశ్యమిది. ఈ వారం లోక్‌సభలో ప్రధాని మోదీ 102 నిమిషాల పాటు ప్రసంగించారు. కాంగ్రెస్‌పై కఠోర విమర్శలు గుప్పించారు. తన పాలనా ఘనతను చాటుకోవడం, కాంగ్రెస్‌పై దాడిచేయడం ఆయన ఎంతగానో ఇష్టపడే, ఆనందించే విషయాలు. లోక్‌సభలో ఆయన ప్రసంగం కొంచెం ఎక్కువగానే సాగింది. అయితే పార్లమెంటులో మోదీ ప్రసంగించడం చాలా చాలా అరుదు గనుక ఆయన సుదీర్ఘ ప్రసంగం పట్ల ఎవరూ అసంతృప్తి చెందలేదు. ఆపరేషన్ సిందూర్ సందర్భంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఆక్షేపించిన వారిపై మోదీ నిర్దయగా తీవ్ర విమర్శలు చేశారు. విశేషమేమిటంటే ఆయన ప్రసంగంలో, సమస్త భారతీయులకు సుపరిచితమైన ఒక పేరు పదే పదే ప్రస్తావితమయింది. తన కంటే ముందు ప్రధానమంత్రిగా ఉన్న వారిలో ఒకరైన జవహర్ లాల్ నెహ్రూ గురించి మొత్తం 14 సార్లు పేర్కొన్నారు. ప్రతిసారీ దేశ పాలకుడుగా నెహ్రూ ‘అపరాధాల’ను మోదీ ప్రస్తావించారు. మోదీ మనసులో నెహ్రూ పట్ల వ్యతిరేకత అంతగా ఎందుకు గూడుకట్టుకుపోయింది? ఆయన ఆలోచనలు నిరంతరం నెహ్రూ పట్ల ఒక తిరస్కారభావంతో ఎందుకు నిమగ్నమవుతున్నాయి? ఇందుకు కారణాలేమిటో చూద్దాం.

నెహ్రూ 1964లో కీర్తిశేషుడు అయ్యారు. మోదీ నవ యవ్వనంలో ఉన్న కాలమది. నెహ్రూ తరవాత, మోదీతో సహా 13 మంది భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించారు. ఇందిరాగాంధీ హయాంలో మోదీ రాజకీయాలలోకి వచ్చారు. 1975లో విద్యార్థి క్రియాశీలిగా ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో పాల్గొనడం ద్వారా మోదీ రాజకీయ జీవితం ప్రారంభమయింది. ఏ ఒక్క ప్రధానమంత్రి వల్లనైనా మోదీ నష్టపోవడం జరిగి ఉంటే ఆ ప్రధాని ఇందిరే కావచ్చు. ఎందుకంటే మోదీతో సహా వందలాది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలను ఆమె అరెస్ట్ చేయించారు. అయినా ప్రధాని మోదీ హేళనకు గురయ్యే గత ప్రధానమంత్రులలో ఇందిర చాలా అరుదుగా ప్రస్తావితమవుతారు. ఆయన ఎప్పుడూ అపహసించేది జవహర్ లాల్ నెహ్రూనే. తొలుత ఒక విషయాన్ని నొక్కి వక్కాణించవలసి ఉన్నది. నెహ్రూ నిస్సందేహంగా నికార్సయిన లౌకికవాది. దేశ ప్రధానమంత్రిగా జాతి జీవనంలో లౌకిక విలువలు వర్ధిల్లేందుకు ఆయన అంకిత భావంతో కృషి చేశారు. భారత్ ఎట్టి పరిస్థితులలోను ఒక ‘హిందూ రాష్ట్ర’ లేదా ఒక ‘హిందూ పాకిస్థాన్’గా పరిణమించకూడదని నెహ్రూ మనఃపూర్వకంగా విశ్వసించారు, ఆకాంక్షించారు. ఈ కారణంగానే ఆయన తరచు హిందుత్వ శక్తులతో ఘర్షించేవారు. భారతీయ సమాజంలో వారి ప్రభావాన్ని తగ్గించేందుకు, సామాజికంగా బహిష్కరించేందుకు ఆయన ఎన్నో విధాలుగా కృషి చేశారు. మహాత్మా గాంధీని హిందూ మత దురభిమాని ఒకడు హతమార్చడం నెహ్రూను కలచివేసింది. హిందూ మతతత్వ శక్తులను సవాల్ చేయాలని నెహ్రూ దృఢంగా సంకల్పించుకున్నారు. బహుళ మత సమాజంగా భారత్ వర్ధిల్లాలని ఆయన ప్రగాఢంగా ఆశించారు. హిందూ మతతత్వం తన రాజకీయ దృక్పథానికి పూర్తిగా విరుద్ధం గనుక ఆయన తుదకంటా దానిపై రాజీలేని పోరాటం చేశారు. మరి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు నెహ్రూ ప్రధాన ‘శత్రువు’ కావడంలో ఆశ్చర్యమేమీ లేదు సంఘీయులు ఆయన్ని సైద్ధాంతికంగానూ, రాజకీయంగానూ తీవ్రంగా వ్యతిరేకించారు, విద్వేషించారు.

ఆరెస్సెస్ సైద్ధాంతిక శిక్షణతో జీవితంలోకి ప్రవేశించిన వ్యక్తి నరేంద్ర మోదీ. సంఘ్‌ను, ఇతర హిందుత్వ సంస్థల ప్రభావాన్ని కట్టడి చేసేందుకు ప్రయత్నించిన నెహ్రూను ఆయన సదా ఒక దుష్ట స్వభావుడుగానే చూశారు. మోదీ రాజకీయ విశ్వాసాలను మౌలికంగా ప్రభావితం చేసిన వ్యక్తి, సంఘ్‌కు సుదీర్ఘకాలం సర్ సంఘ్ చాలక్‌గా ఉన్న, గురూజీగా సుప్రసిద్ధుడు అయిన ఎమ్ఎస్ గోల్వాల్కర్. 1940 నుంచి 1973 దాకా సంఘ్ అధినేతగా ఉన్న గోల్వాల్కర్ , నెహ్రూను తన ప్రధాన ప్రత్యర్థిగా పరిగణించారు. ప్రథమ ప్రధానమంత్రి పట్ల గోల్వాల్కర్‌కు అటువంటి అభిప్రాయం ఉన్నప్పుడు ఆయన ప్రచండ శిష్యుడైన మోదీ, నెహ్రూను వ్యతిరేకించడంలో ఎందుకు వెనుకబడి ఉంటారు?

నెహ్రూ పట్ల మోదీ తీవ్ర వ్యతిరేకతకు రెండో కారణం కాంగ్రెస్ పార్టీ తీరుతెన్నులే. నెహ్రూ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ ఆయన్ని ఒక దైవాంశ సంభూతుడుగా ఆరాధించింది. స్వతంత్ర భారతదేశానికి నెహ్రూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడు అన్న వాస్తవాన్ని అలక్ష్యం చేసింది. ప్రధానమంత్రిగా 17 ఏళ్ల పాలనలో నెహ్రూ సాఫల్య వైఫల్యాలపై నిష్పాక్షిక చర్చను ప్రోత్సహించలేదు. నెహ్రూ సామ్యవాద విధానాలపై విమర్శలను సహించలేదు. ఆయన అనుసరించిన కశ్మీర్, చైనా విధానాలు సరైనవేనని సమర్థించింది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నెహ్రూ విధానాల ప్రభావాన్ని, చారిత్రక వారసత్వాన్ని రూపుమాపేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తూ వస్తోంది. ఇది మూడో వివాదాస్పద విషయాన్ని ప్రస్తావించడాన్ని అనివార్యం చేస్తుంది. దేశ రాజకీయాలలో నెహ్రూ %–% గాంధీ కుటుంబ ఆధిపత్యమే ఆ అంశం. నెహ్రూ అనంతర కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం వంశపారంపర్య రాజకీయాల ప్రాబల్యంతో ప్రధానంగా ప్రభావితమయింది. కాంగ్రెస్‌ను ఒక కుటుంబ జాగీరుగా మార్చి వేసింది ఇందిరాగాంధీయే అయినప్పటికీ ‘వంశ పారంపర్య’ రాజకీయాలకు ఆద్యుడుగా నెహ్రూను తప్పుపడుతున్నారు. ప్రధానమంత్రి పదవిలో ఆయన వారసుడుగా లాల్ బహదూర్ శాస్త్రి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయ్యారన్న వాస్తవాన్ని నెహ్రూను విమర్శిస్తున్నవారు విస్మరిస్తున్నారు. ‘నెహ్రూ వారసుల చర్యలు ఆయన పేరు ప్రతిష్ఠలకు తీరని నష్టాన్ని కలిగించాయని’ చరిత్రకారుడు రామచంద్ర గుహ అన్నారు. ఇది పూర్తిగా నిజం.

నెహ్రూ పట్ల మోదీ వ్యతిరేకతకు కారణమైన మరో ప్రధాన విషయాన్ని పేర్కొంటాను. నరేంద్ర మోదీ అసాధారణంగా ఆకట్టుకునే వ్యక్తి అనడంలో ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. మోదీ గత ఏడాది తనను తాను ‘జైవికంగా జన్మించని అవతారపురుషుడు’గా అభివర్ణించుకున్నారు. అటువంటి తనకు, భారతదేశ మహోన్నత ప్రధానమంత్రిగా గుర్తింపు పొందాలన్న తన ఆకాంక్షకు మధ్య అడ్డుగా ఉన్న ఏకైక వ్యక్తి నెహ్రూయే అని మోదీ భావిస్తున్నారు. భారత ప్రధానమంత్రి పదవిలో సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా మోదీ ఇటీవలే ఇందిరాగాంధీ రికార్డును అధిగమించారు. ఇప్పుడు తనకు, శాశ్వత ప్రభావదాయక గణాంక మైలురాయికి మధ్య నెహ్రూ మాత్రమే అడ్డుగా ఉన్నారు. అయితే ఇది కేవలం ఒక రికార్డు బద్దలుగొట్టే అంకెల క్రీడ కాదు. నెహ్రూవియన్ భారత్ భావనను పూర్తిగా విడనాడి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రబోధాల ప్రాతిపదికన ఒక ‘కొత్త’ భారతదేశాన్ని నిర్మిస్తున్న ప్రప్రథమ ప్రధానమంత్రిని తానేనన్న భావన తన అనుయాయుల మనసుల్లో సుస్థిరంగా నెలకొల్పేందుకు నెహ్రూపై తన దృష్టిని నిరంతరాయంగా కేంద్రీకరించవలసిన అవసరం మోదీకి ఉన్నది. ఒక పురాతన నాగరికత వైభవాన్ని, ప్రాచీన హిందూ మత గ్రంథాల స్ఫూర్తిని ఆరెస్సెస్ కీర్తిస్తుండగా వైజ్ఞానిక దృక్పథం, నవీన సాంకేతికతల ఆలంబనతో ఒక ఆధునిక సమాజాన్ని నిర్మించేందుకు నెహ్రూ కృషి చేశారు. భారత్ భావనపై ప్రభావశీల నెహ్రూవియన్ ఏకస్వామ్యాన్ని బద్దలు గొట్టేందుకు నెహ్రూ కీర్తికాయాన్ని కూల్చివేయాల్సిన అవసరం మోదీకి ఉన్నది. అందుకు ఏకైక మార్గం విదేశాంగ విధానం నుంచి దేశీయ వ్యవహారాల దాకా నెహ్రూ తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించడమే. వ్యక్తిగా, పాలకుడుగా నెహ్రూ లోపాలను ఎత్తి చూపడం ద్వారా చరిత్రలో ఆయన సమున్నత స్థానాన్ని తక్కువ స్థాయికి కుదించివేయడమే ప్రధాని మోదీ ప్రధానలక్ష్యంగా ఉన్నది. ఈ లక్ష్య సాధనలో మోదీ, ఆయన మద్దతుదారులు ఒక మౌలిక తప్పు చేస్తున్నారు: అర్ధ సత్యాలు, అబద్ధాలతో నెహ్రూ ఘనతను కళంకితం చేయడానికి ఎంతగా ప్రయత్నిస్తున్నారో అంతకంటే మరెంతో ఎక్కువగా ఆయన శతాధిక కోట్ల భారతీయుల మనసుల్లో సజీవంగా వెలుగొందుతున్నారు.

తాజా కలం: ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు 75 సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత విధిగా పదవీ బాధ్యతల నుంచి వైదొలగాలన్న సంచలనాత్మక ప్రతిపాదనపై ఇటీవల తీవ్ర చర్చ జరుగుతున్న సమయంలో ‘పదవి నుంచి వైదొలిగే విషయాన్ని ప్రధాని మోదీ పరిశీలనలోకి తీసుకుంటారా?’ అని బీజేపీ నాయకుడు ఒకరిని ప్రశ్నించాను. ‘కనీసం 2031 దాకా మోదీ అటువంటి ఆలోచన చేయరు’ అని ఆ నేత బదులిచ్చారు. కారణమేమిటని ప్రశ్నించగా ‘భారత ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం కొనసాగడంలో నెహ్రూ రికార్డును మోదీ ఆ ఏడాది అధిగమిస్తారని’ ఆ నాయకుడు వివరించారు.

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

మొదటిపేజీ తరువాయి

అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్



మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు– అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు–కుంటు–న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు–, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు– మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

మొదటిపేజీ తరువాయి

సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు–డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు– పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. ‘బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ‘ఫాల్కన్’ మోసం..

## రూ.18 కోట్ల విలువైన ఆస్తులు జప్తు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ స్కీమ్ కేసుల్లో సంస్థకు చెందిన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జప్తు చేసింది. రూ.18.14 కోట్లు విలువైన 12 స్థిరాస్తులను అధికారులు జప్తు చేశారు. మెస్సర్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు అమర్‌దీప్ కుమార్‌పై ఈడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బాధితుల నుంచి పెట్టుబడుల పేరుతో దాదాపు రూ.792 కోట్లు ఈ సంస్థ వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో మోసం చేసి సంపాదించిన అక్రమ ఆస్తులను గుర్తించి వాటిని జప్తు చేస్తున్నారు. ఫాల్కన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అమర్‌దీప్ కుమార్‌కు చెందిన హాకర్ 800%ూ% విమానాన్ని ఇప్పటికే ఈడీ జప్తు చేసింది.

# పొన్నం Vs దాసోజు..

## రేషన్ కార్డుల పంపిణీలో గందరగోళం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని బంజారాహిల్స్ బంజారా భవన్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగాన్ని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, కార్పొరేటర్లు అడ్డుకోవడంతో గందరగోళం నెలకొంది. గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మంత్రి పొన్నం మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో 6లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని దాసోజు శ్రవణ్ బదులిచ్చారు. సమస్యలు చెబుతామని భారత రాష్ట్రసమితి కార్పొరేటర్లు ప్రయత్నించడంతో మంత్రి పొన్నం, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్లు తమాషా చేస్తున్నారా? అని దానం మండిపడ్డారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

మొదటిపేజీ తరువాయి

అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు–కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు– అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ మీద కూడా రన్ చేసినట్లు– ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు.

## శామీర్ పేట్ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు గురుకులాలు ఏర్పాటు చేసి ఉత్తమమైన విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి తెలిపారు. శుక్రవారం శామీర్‌పేట్ లోని మహత్మాగాంధీ జ్యోతి రావ్ పూలే వెనుకబడిన తరగతులు బాలుర గురుకుల పాఠశాల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా బోనాల వేడుకలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



మేడ్చల్ నియోజకవర్గం తూంకుంట మున్సిపల్ అంతాయిపల్లి లోని మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారి దేవాలయంలో బోనాల సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి కుటుంబ సమేతంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అధికారులు, తోటి ఉద్యోగులు పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా సాగి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

## తోటి ఉద్యోగి కుటుంబానికి ఆసరాగా నిలిచిన మేడ్చల్ ఆర్టీసీ డిపో ఉద్యోగులు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ డిపో ఉద్యోగులు మానవత్వం చాటుకున్నారు. డ్రైవర్ లక్ష్మప్ప ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా.. మిగిత డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సూపర్వైజర్లు చందా రూపంలో వేసుకొని రూ. 76,450 లక్ష్మప్ప భార్య కవిత, కూతుర్లు సింధు, బిందు కు చదువు నిమిత్తం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బర్త్ డే పార్టీకి పిలిచి యువతిపై అత్యాచారం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

బర్త్‌డే పార్టీకి వచ్చిన యువతిపై మేడ్చల్ బాలానగర్ పీఎస్ పరిధిలో యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. సిద్ధారెడ్డి (24) అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో నెల రోజుల క్రితం పరిచయమైన యువతిని గురువారం తన పుట్టినరోజు వేడుకకు ఆహ్వానించి, మద్యం తాగించి అత్యాచారం చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెట్ పల్లిలో వన మహోత్సవం కార్యక్రమం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**




జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మహిళలచే మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలను నాటారు.

# శీలేన శోభతే విద్య

### – విద్యతో బలం, ధైర్యం అలవడుతుంది
### – విద్యతో పాటు సంస్కారం అలవర్చుకోవాలి



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**

విద్యతో వచ్చే బలం, ధైర్యం దేనితో రాదని, తల్లి తండ్రుల కష్టాలు పోవాలంటే పిల్లలకు మంచి విద్యను అందించాలని, విద్యతో పాటు సంస్కారం వ్యక్తిగత జాతీయ శీలం నేర్పాలని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో రైతు వేదికలో నుతనంగా వచ్చిన రేషన్ కార్డులను జిల్లా అదనపు కలెక్టర్ లత, రెవెన్యూ శాఖ అదికారులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రతి వ్యక్తికి చదువే ప్రదానం అనీ, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల కోసం సకల సౌకర్యాలు ఉన్నాయన్నారు.

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**

బిడ్డకు తల్లిపాలే అరోగ్య ధాయకమని, అంగన్వాడీ కేంద్రాల్లో ఆగష్టు 1 నుండి 7 వరకు తల్లి పాలవారోత్సవాలు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల అంగన్వాడీ సూపర్వైజర్ శోభారాణి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ తల్లిపాలపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు.

## నిమిషా ఉరిశిక్ష వాయిదా పడింది

### – రద్దు కాలేదు కేంద్రం – కేంద్ర ప్రభుత్వ ప్రకటన

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



కేరళ నర్సు నిమిషా ప్రియ కేసులో కేంద్రం శుక్రవారం కీలక ప్రకటన చేసింది. మరణశిక్ష రద్దు నివేదికలను భారత్ తిరస్కరించింది. నిమిషా ఉరిశిక్ష వాయిదా మాత్రమే పడిందని, రద్దు కాలేదని స్పష్టం చేసింది.ఈ కేసుపై భారత్, యెమెన్‌తో చర్చలు జరుపుతున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. భారత ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా యెమెన్‌లో నిమిషాకు ఉరిశిక్ష వాయిదా పడింది.ఈ సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం' అని తెలిపారు.అయితే..నిమిష ఉరిశిక్ష రద్దు ప్రయత్నం మేమంటే మేము చేశామని కొందరు ప్రకటించుకొని క్రెడిట్ కొట్టేయాలని ప్రయత్నిస్తున్న విషయం చూస్తున్నాం.

## న్యాయవాదులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి

### – కోరుట్ల కోర్ట్ ఇన్ ఛార్జ్ జడ్జి శ్రీ నారం అరుణ్ కుమార్

**కొండబత్తిని అమర్ నాథ్,కరపత్రం కోరుట్ల టౌన్**



కోరుట్ల కోర్ట్ ఇన్ ఛార్జ్ జడ్జి నారం అరుణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా,ఇన్ ఛార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ రాష్ట్ర పబ్లిక్ ప్రోసిక్యూటర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కావడంతో కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం కోరుట్ల కోర్ట్ హాలులో వారికి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ బైరి విజయ్ కుమార్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది బోయిని సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయమూర్తులకు కూడా హక్కుల సంఘాలుంటాయని ఈరోజే తెలిసిందని అన్నారు.సామాన్య ప్రజల హక్కుల కొరకు న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు.కక్షిదారులున్యాయం కొరకు న్యాయమూర్తుల వైపు ఆశగా చూస్తారు..కానీ న్యాయమూర్తులు కూడా తమ హక్కుల కొరకు పోరాడడం మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ లోని గొప్పదనం అని అన్నారు.ప్రతి వ్యక్తి మొదట సాధారణ పౌరుడే అనే పరిగణన చాలా గొప్పదని అన్నారు.అది మన రాజ్యాంగ స్ఫూర్తి అని అన్నారు.

**– తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన ఇంచార్జ్ జడ్జ్ శ్రీ నారం అరుణ్ కుమార్ గారు,**

ఇన్ ఛార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ప్రణయ్ రాష్ట్ర పబ్లిక్ ప్రోసిక్యూటర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కావడం హర్షణీయమని, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అందుకోవాలని న్యాయవాది శ్రీ బోయిని సత్యనారాయణ ఆకాక్షించారు.అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ బైరి విజయ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహ భరితంగా, స్ఫూర్తి దాయకంగా జరిగింది.

## నూతన మునిసిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు



**కరపత్రం ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 1**

అశ్వరావుపేట మున్సిపాలిటీగా అవతరించిన తరుణంలో నూతన మున్సిపల్ కమిషనర్ గా నాగరాజు నియమతులయ్యారు.వారిని సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అశ్వరావుపేట మున్సిపాలిటీకి ఆహ్వానం పలికారు. నూతన కమిషనర్ తో ప్రస్తుత అశ్వరావుపేట మున్సిపాలిటీ స్థితిగతులను వివరించడం జరిగింది, అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన సదుపాయాల కల్పన గురించి వారికి వివరించడం జరిగింది. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా సమతుల్యంగా పనిచేయాలని కోరుతూ నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు....

ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, సిపిఐ నాయకులు సయ్యద్ రజ్వీ, మహిళా సంఘం నాయకులు చీపుర్ల సత్యవతి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్య కుమారి,షేక్ రసూల్ బి తదితరులు పాల్గొన్నారు..

## పోలీస్ యాక్ట్ 30, 30(ఏ) అమలు



**భిక్నూర్ ఆగష్టు 01**
**కరపత్రం ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 30, 30(ఏ) పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ రాజేశ్ చంద్ర తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుంచి 30వ వరకు జిల్లా వ్యాప్తంగా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా కామారెడ్డి జిల్లా ప్రజలు ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, చేయవద్దని నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు ఎలాంటివి నిర్వహించకూడదన్నారు.

## 23 ఏళ్ల విశేష సేవల తర్వాత పదవీవిరమణ పొందిన హోంగార్డు దాసరి లింగయ్యకు ఘనంగా వీడ్కోలు



**కరపత్రం ప్రతినిధ్తి కరీంనగర్ ఆగష్టు 01**

హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో 23 ఏళ్లపాటు అపార సేవలందించిన హోంగార్డు దాసరి లింగయ్య శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ లింగయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు.వీరానికి గుర్తుగా లింగయ్యకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పోలీస్ శాఖకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని కమిషనర్ పేర్కొన్నారు. సేవలో చూపిన నిష్ఠ, కట్టుబాటు యువ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. పదవీవిరమణ అనంతరం ఆయన్ను ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్న శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) మోడెం సురేష్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు...

**కరపత్రం ప్రతినిధి సిద్దిపేట**
**జిల్లా హుస్నాబాద్ 01**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసంలో, శ్రావణ శుక్రవారం కుంకుమ పూజా నిర్వహించారు. ఈ కుంకుమ పూజలో 63 మంది మహిళలు, 150 మంది భక్తులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ పూజలో మహిళలు ఆలయ కమిటీ డైరెక్టర్లు రాగి కవిత, నార్ల విజయలక్ష్మి కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అన్న ప్రసాదము తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ వరయోగుల మురళీధర్ స్వామి, ప్రధాన కార్యదర్శి అనంత స్వామి, కోశాధికారి శ్రీనివాస్ స్వామి, కమిటీ డైరెక్టర్లు అశోక్ కుమార్, నార్ల చంద్రశేఖర్, గౌరిశెట్టి ప్రకాష్ గందె చంద్రమౌళి ఉన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక

శనివారం ఆగస్ట్ 2 2025

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**- ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**
**- కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు**




**కరపత్రం ప్రతినిధి హన్మకొండ, ఆగస్టు 01:**
హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని,ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఫాల్స్ హైస్కూల్ లో వరల్డ్ స్కార్ఫ్ డే దినోత్సవం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 01:**
భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో వరల్డ్ స్కార్ఫ్ డే దినోత్సవం పురస్కరించుకొని స్థానిక సెయింట్ ఫాల్స్ హైస్కూల్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ సెరెమెని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్జీ 1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి హాజరై కార్యక్రమంలో భాగంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు స్కార్ఫులు ధరింప చేశారు. కార్యక్రమంలో సెయింట్ పాల్స్ హైస్కూల్ డైరెక్టర్ ఫాదర్ షిబిన్ మ్యాథోస్ జాన్, హెడ్ మిస్ట్రెస్ వాణి, గైడ్ కెప్టెన్ కే.లక్ష్మి కుమారి, స్కౌట్ మాస్టర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమునకు కొత్తగూడెం నుండి వెంకటస్వామి, సాయి నిరంజన్, స్థానిక సీనియర్ రోవర్ లీడర్లు బుచ్చయ్య, దేవేందర్, గట్టు మల్లు, రామ్ చందర్, రాజయ్య, జి.కుమార్, సతీష్, జ్యోతి, నీలిమ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలిగా మారిన తాజా మాజీ కార్పొరేటర్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 01:**
ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే చెత్త సమస్యను పరిష్కరించడంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విఫలం కావడంతో తన డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు పరిశుద్ధ కార్మికురాలిగా మారి ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు. 25వ డివిజన్ లో చెత్త సేకరణకు సంబంధించిన వాహనాలు రాకపోవడంతో ప్రజలు పలుమార్లు నగునూరి సుమలత రాజు దృష్టికి తీసుకు రాగా ఆమె అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా కనీస స్పందన లేకపోవడంతో ఇక చేసేది ఏమీ లేక ఆమె స్వయంగా తన స్కూటీకి రెండు డబ్బాలను అమర్చుకొని చెత్త సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులు 25వ డివిజన్ లో చెత్త సేకరణకు రాకపోవడంతో తానే పరిశుద్ధ కార్మికురాలిగా మారాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు.రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, ఇప్పటికే జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో అధికారులు పూర్తిగా కమిషన్లకు అలవాటు పడి ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం గా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి వీధులన్నీ చిత్తడిగా మారి, పాములు, విషపూరిత పురుగులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. 25వ డివిజన్ లోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధోగతికి గురైందని, ఫాగింగ్ చేపట్టకపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు, వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో అధికార పార్టీకి చెందిన నేతల డివిజన్లకు మాత్రమే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం పనిచేయడం ఇకనైనా మానాలని హితువు పలికారు. 25వ డివిజన్ అభివృద్ధి, పారిశుధ్యం విషయంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సుమలత హెచ్చరించారు. తాజా మాజీ కార్పొరేటర్ సుమలత రాజు చేపట్టిన ఈ వినూత్న నిరసన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నిన్న మొన్నటి వరకు కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన సుమలత ఇంటింటికి వచ్చి చెత్త సేకరణ చేస్తుండడంతో ప్రజలు ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం కల్పించింది.

# టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెడ్డి రాజ్ కుమార్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 01:**
టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెడ్డి రాజ్ కుమార్ విజయం సాధించారు. శుక్రవారం గోదావరిఖనిలో ఎన్నికలు నిర్వహించారు. రెడ్డి రాజ్ కుమార్, ఎం డీ జాఫర్ పోటీపడగా.. మొత్తం 161 ఓట్లు పోలు అయ్యాయి. కాగా, రెడ్డి రాజ్ కుమార్ కు 89 ఓట్లు సాధించి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రవి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, గోదావరిఖని సీనియర్ మెకానిక్ గణేష్, శ్రీనివాస్ రెడ్డి, మాతంగి శివ, సంజీవరెడ్డి, సమ్మిరెడ్డి, సత్యం పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేట మండలంలో తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మీదకు నర్సాపూర్.**





మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన... అధిక ధరలకు యూరియాను అమ్మిన... సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు.ఎన్ని ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన... అధిక ధరలకు యూరియాను అమ్మిన... చర్యలు తీసుకుంటామన్నారు.
జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం








**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు 01**
ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ అశోక్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ పలు కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్నా గాని గొర్రెల కాపరుల రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి లో వెనుకబడి ఉన్నారు ఇప్పుడున్న ప్రభుత్వం చొరవ తీసుకొని గొర్ల కాపట్లకు అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

1.గొర్రెల కాపరులకు 10 లక్షల ప్రమాదబీమా. మరియు
2.50 సంవత్సరాలు పూర్తయిన గొర్ల కాపరులకు 5000 రూపాయల పింఛను
3. పశుసంవర్ధక శాఖలో గొర్రెల కాపరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
4. గొర్రెల కోసం ప్రతి గ్రామంలో 559 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి కేటాయించి గొర్రెల కోసం షెడ్లు నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు కేటాయించి 80,% శాతం సబ్సిడీ రుణాలు కాపరుల సహకార సంఘానికి అందజేయాలి
5. మటన్ షాపుల హోల్ సేల్ ప్రతి సొసైటీల ద్వారా మార్కెట్ చేయుటకు
6. 50% సబ్సిడీ రుణాల 10 లక్షల వరకు ప్రభుత్వం ఇవ్వాలలీ
7. సహకార సంఘాలు వెంటనే ఎలక్షన్లో జరిపి ఆ సంఘం ద్వారానే గొర్రెల కాపరులకు రుణాలు ఇచ్చే విధంగా నిధులు కేటాయించాలి
8. ప్రతి మండల కేంద్రంలో వారసంత కొరకు ప్రభుత్వ భూమి కేటాయించి వారి సొంత జరిపించే విధంగా చొరవ తీసుకోవాలి
9. నామినేట్ పదవులలో గొర్రెల కాపరులకు కేటాయించాలి

# అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,ఆగస్ట్1**
ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు- చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు- తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

# గుమ్మడి మల్లేశం సేవలు మరువలేమన్నాడు కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్.







**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 01**
కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ గొల్లపల్లి శాఖ మేనేజర్ గా విధులు నిర్వహించిన గుమ్మడి మల్లేశం ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం రోజున కరీంనగర్ కేడీసీసీ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెస్కాబ్ , చైర్మన్ కోడూరి రవీందర్, వైస్ చైర్మన్ పింగిలి రమేష్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: గుమ్మడి మల్లేశం ఉద్యోగ విరమణ తర్వాత తాను మంచి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలన్నారు, మల్లేశం అటెండర్ స్థాయి మేనేజర్ ఎదగడం చాలా గొప్పదన్నారు. గౌరవం ఇవ్వడంలో నాంది మల్లేశం .చదువుతో పని లేకుండా ట్యాలెంట్ లో పైకొచ్చిన వ్యక్తి. అయన వినయ విధేయతతో పనిచేసి ఉద్యోగ ధర్మం పాటించిన వ్యక్తి మల్లేశం అన్నారు. వారు బ్యాంక్ యొక్క విధివిధానాలు పాటిస్తు సేవలందించారు. సంస్థ ఉన్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. 30 సంవత్సరాలు బ్యాంకు సేవలు అందించి రిటైర్మెంట్ కూడా సంతోషం అన్నారు ఏ పని చెప్పిన అంకితభవంతో పనిచేశారన్నారు.